విద్యా నిలయాల్లో సకల సౌకర్యాలు

కార్పొరేట్ ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో విద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం నాడు–నేడు పనులతో బడుల రూపురేఖలను మార్చింది. విద్యార్థులకు ఆహ్లాదకర మైన వాతవరణం కల్పించి చక్కటి విద్య అందించేందుకు వేల కోట్ల రూపాయాలను ఖర్చు చేసింది.


శుద్ధ నీటి కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్

ఆదోని సెంట్రల్: ఆదోని పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని 108 పాఠశాలల్లో రూ.1463.99 కోట్లతో ప్రభుత్వం నాడు–నేడు పనులను చేపట్టింది. పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టి రూపురేఖలు మార్చింది. పిల్లలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించింది. దశాబ్దాల తరబడి పాఠశాలల్లో సరైన వాతావరణం లేక అనేక మంది తమ పిల్లలను ప్రైవేట్ బడులలో చేర్పించేవారు. నేడు పాఠశాలలో వచ్చిన మార్పులను చూసి తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిస్తున్నారు. అలాగే పిల్లలకు జగనన్న విద్యా కానుకతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థి నిరుత్సాహ పడకూడదని ప్రైవేట్ బడుల మాదిరిగా పేద, మధ్య తరగతి పిల్లలు వెళ్లాలని ప్రభుత్వం దుస్తులు, టై, బూట్లను కూడా పంపిణీ చేస్తుంది. ఉచితంగా పుస్తకాలు, నోటు పుస్తకాలను కూడా పంపిణీ చేస్తుంది.

సౌకర్యాలు ఇలా..

కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా ప్రభుత్వ బడులలో విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పిస్తోంది. విద్యార్థులకు అనుగుణంగా ప్రతి పాఠశాలకు 10 కాంపోనెంట్ కింద రూ.12 లక్షల నుంచి రూ.16 లక్షల నిధులను కేటాయించింది. ఈ నిధులతో ప్రతి పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, బాత్‌రూమ్స్, విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించారు. ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని వసతులను కల్పించింది.

గతంలో ఈ సౌకర్యాలు లేవు

గతంలో ఏ ప్రభుత్వం కూడా విద్యార్థులకు సౌకర్యాలను కల్పించలేదు. దశాబ్దాల తరబడి పాఠశాలల్లో సౌకర్యాలు లేక పిల్లలు ఇబ్బందులు పడేవారు. బాత్‌రూమ్‌కు వెళ్లాలంటే అరుబయటకు వెళ్లాల్సి వచ్చేది. ఇంటి నుంచి బాటిళ్లలో తాగునీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి. ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే బెంచీలు ఉండేవి. ప్రాథమిక స్థాయి పిల్లలు కింద కూర్చొని చదువుకోవాల్సిన పరిస్థితి. జగనన్న ప్రభుత్వం ఏర్పడిన తరువాత పాఠశాలల్లో అన్ని సౌకర్యాలను కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు.




నాడు-నేడు కింద అభివృద్ధి చెందిన కల్లుభావి ప్రాథమిక పాఠశాల

పిల్లల చదువుల ఖర్చు తగ్గింది



మాకు నలుగురు పిల్లలు. ప్రైవేట్ బడులకు పంపి చదివించే స్థోమత లేదు. ప్రభుత్వ బడులలోనే చదివించాను. పెద్ద వాడు డిగ్రీ, రెండవ వాడు ఇంటర్, పాప 6వ తరగతి, ఇంకొకరు 3వ తరగతి చదువుతున్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత పుస్తకాల నుంచి బట్టలు, షూల వరకు అన్ని ఉచితంగా ఇస్తున్నారు. అమ్మ ఒడి డబ్బులు కూడా వస్తున్నాయి. ప్రభుత్వం అందించిన డబ్బును పిల్లల అవసరాలకు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఇలాంటి సౌకర్యాలు లేవు. ఇంగ్లిషు మీడియం చదువులు కూడా చెబుతున్నారు. మా పిల్లలకు ఇంతకంటే ఏం కావాలి.
– కృష్ణవేణి, విద్యార్థిని తల్లి, లేబర్ కాలనీ, ఆదోని

పాఠశాలలకు పూర్వ వైభవం



ఆదోని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లోని 108 పాఠశాలల్లో నాడు నేడు పనులు జరిగాయి. అన్ని పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్తు, టాయిలెట్స్, బాత్‌రూమ్స్ వంటి సౌకర్యాలు కల్పించారు. పిల్లలకు ఆహ్లాదకరమైన వాతవరణం కల్పించి విద్యను అందించడం సంతోషంగా ఉంది. గతంలో ఈ పరిస్థితి లేదు. అలాగే పిల్లలకు నాణ్యమైన భోజనంతో పాటు జగనన్న విద్యా కానుక ద్వారా షూల నుంచి పుస్తకాల వరకు అన్నీ ఉచితంగా అందిస్తున్నారు. పేద, మధ్య తరగతి వారిపై భారం పడకుండా ప్రభుత్వమే పిల్లలను చదివిస్తోంది.
– బి.శివరాములు మండల విద్యాధికారి


పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల


పురపాలక పాఠశాలలో నిర్మించిన బాత్‌రూమ్స్

గతంలో ఇలాంటి మార్పులను చూడలేదు



పాఠశాలల్లో ఇలాంటి మార్పులను ఎప్పుడు చూడలేదు. బాత్‌రూమ్స్, టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యాలను కల్పించారు. పిల్లలు తాగడానికి శుద్ధమైన నీరు ఏర్పాటు చేశారు. నాణ్యమైన భోజనంతో పాటు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల (ఐఎఫ్‌పీ) ద్వారా డిజిటల్ విద్యాబోధన అందిస్తున్నారు. పిల్లలు కూడా బాగా ఇంటరాక్టివ్ అవుతున్నారు. పిల్లలకు అర్థం కాకపోతే మ్యాన్‌వల్‌గా చేసి చూపిస్తాం. బైజూస్ కంటెంట్ వంటి వీడియోలు పిల్లలకు ఉపయోగకరంగా ఉన్నాయి.
– అబిదా బేగం, ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు, ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక పాఠశాల

క్లుప్తంగా

దర్గాలో భక్తుల సందడి


పూజలందుకుంటున్న ఖాదర్‌లింగస్వామి

కౌతాళం: కౌతాళంలో మత సామరస్యానికి ప్రతీకగా వెలుగొందుతున్న జగద్గురు ఖాదర్ లింగ స్వామి దర్గాకు గురువారం భక్తులు తరలివచ్చి స్వామి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో ఫాతెహాలు, ప్రార్థనలు చేశారు. దీంతో దర్గా పరిసర ప్రాంతాలన్ని భక్తులతో సందడిగా మారాయి. అధికంగా తరలివచ్చిన భక్తులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున ఐదు గంటలకు దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్టీ, పీఠాధిపతి ఖాదర్ బాష చిష్టీలు స్వామి సమాధికి గంధం పూసి ప్రత్యేక ఫాతేహాలు చేపట్టారు.

నేషనల్ పారా అథ్లెటిక్స్‌కు ఎంపిక



క్రీడాకారుడు పింజరి బషీర్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ప్రసాద్

మంత్రాలయం: మండలంలోని రచ్చుమర్రి ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పింజరి బషీర్ నేషనల్ పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన విశాఖపట్నంలో జరిగిన పారా అథ్లెటిక్స్ ఏపీ స్టేట్ సెమినార్ చాంపియన్ షిప్‌లో 1500 మీటర్ల పరుగు పందెంలో బషీర్ తృతీయ స్థానంలో నిలిచి జనవరి 9న గోవాలో జరిగే నేషనల్ పారా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్


వివరాలు వెల్లడిస్తున్న సెబ్ సీఐ హరికృష్ణ

ఆదోనిరూరల్: ఆదోని పట్టణంలోని బావాజీపేటలో బోయ నరసింహులు అనే వ్యక్తి ఇంటి వద్ద కర్ణాటక మద్యం 10 బాక్సులను కలిగి ఉండగా గుర్తించి అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరికృష్ణ గురువారం విలేకరులకు తెలిపారు. మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అక్రమంగా ఎవరైనా కర్ణాటక మద్యాన్ని అమ్మినా, నిల్వ ఉంచిన, సరఫరా చేసినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వేగంగా సీసీ రోడ్డు నిర్మాణం


హాలహర్విలో సీసీ రోడ్డు నిర్మిస్తున్న దృశ్యం

హాలహర్వి: మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీల్లో ఎమ్మెల్యే గ్రాంట్ కింద మంజూరైన రూ.7 లక్షలతో సీసీ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ భీమప్పచౌదరి తెలిపారు. ఈ మేరకు గురువారం సీసీ రోడ్లకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారని, స్పందించిన మంత్రి గుమ్మనూరు రూ.7 లక్షలతో సీసీ రోడ్ల పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దీంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు రాజశేఖర్, కాంట్రాక్టర్ రామయ్య పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు


సారా బట్టీని ధ్వసం చేస్తున్న ఇస్వీ ఎస్ఐ శ్రీనివాసులు

ఆదోనిరూరల్: మండలంలోని ఇస్వీ కొండల్లో నాటుసారా స్థావరాలపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు ఇస్వీ ఎస్ఐ శ్రీనివాసులు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ దాడుల్లో 1200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, ఆదోని పట్టణానికి చెందిన ఉదయ్‌కుమార్, రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జగనన్నతోనే అన్ని వర్గాల అభ్యున్నతి


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు ప్రియాంక

మంత్రాలయం: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మహిళా నాయకురాలు ప్రియాంక పేర్కొన్నారు. గురువారం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బీమా రెడ్డి, ఇన్‌ఛార్జ్ విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్యలతో కలిసి మంత్రాలయం సచివాలయం–2 పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎం వైఎస్ జగనన్ననే గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కాలనీలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. వ్యవసాయ సలహా మండలి సభ్యులు రాఘవేంద్ర, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కోకన్వీనర్ రాఘవేంద్రచార్, ఉప సర్పంచ్ పరమేష్, ఎంపీటీసీ వెంకటేష్ శెట్టి, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

విద్యాలయం నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న నిర్వాహకురాలు నిర్మల, వైఎస్సార్‌సీపీ నాయకులు

కోసిగి: స్థానిక నాడుగేని వీధి కాలనీ సమీపంలో ప్రజాపతి బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం నిర్వాహకురాలు నిర్మల సమక్షంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీ మోహన్ రెడ్డి చేతల మీదుగా భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కోసిగిలో ఈశ్వరీయ విద్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొంది విశ్వశాంతి మానవాళి కోసం నిరంతరం పరితపిస్తున్న ఈశ్వరీయ విద్యాలయం బృందం సభ్యులను అభినందించారు. ఈ మేరకు భూమి పూజ చేసి రాజస్థాన్‌లోని మౌంట్ అబు ప్రాంతం నుంచి తీసుకొచ్చిన మట్టితో విద్యాలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఎంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, నాడుగేని నాగరాజు, నరసింహులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

ఆదోని సెంట్రల్: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంను ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవిశెట్టి మాట్లాడుతూ.. పార్టీని స్థాపించి నేటికి 138 సంవత్సరాలు అయ్యిందన్నారు. 72 మంది సభ్యులతో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ నేడు దేశవ్యాప్తంగా ఆదరణ పొందినట్లు వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజలు బాగుపడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలన్నారు. ఆ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎండీ నూర్, ఎస్సీ సెల్ కార్యదర్శి తాయన్న, నాయకులు హుసేన్ బాషా బేగ్, రఫీక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియెట్ దశ కీలకం

కోసిగి: విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియెట్ దశతో కీలక మలుపు ప్రారంభం అవుతోందని కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనోజ్‌కుమార్, అడ్వకేట్ లోకేష్, ఏబీవీపీ స్టేట్ జాయింట్ కార్యదర్శి స్వామి పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సమక్షంలో, కోసిగి ఏబీవీపీ సంఘం ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అవగావన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇంటర్మీడియెట్‌లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయవచ్చన్నారు ఉపాధ్యాయుడు సిద్దార్థ రెడ్డి, ఏబీవీపీ టౌన్ అధ్యక్షుడు బసవరాజు, సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ ఏర్పాటుకు చర్యలు


ప్రజలతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, తహసీల్దార్ వెంకటలక్ష్మి

ఆదోనిరూరల్: ఆదోని మండలంలోని సంతెకూడ్లూరు గ్రామం దళిత కాలనీలో పోలింగ్ బూత్ ఏర్పాటు కోసం గతంలో స్పందన కార్యక్రమంలో ఇచ్చిన అర్జీ మేరకు సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ, తహసీల్దార్ వెంకటలక్ష్మి గురువారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు పరమేష్, మహారాజు మాట్లాడుతూ దళిత కాలనీలో సుమారుగా 600 నుంచి 800 మంది ఓటర్లు ఉన్నాయని, గ్రామంలో అగ్రకులాల పెత్తందారితనం వల్ల దళితులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోలేక పోతున్నారన్నారు. ఎస్సీ కాలనీ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని కోరారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని జిల్లా ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. కేవీపీఎస్ గ్రామ కమిటీ సభ్యులు రాము, ఈరన్న, ఆటో ఈరన్న, మహారాజు, శ్యామ్, రమేష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులతో సమీక్ష


ఎన్నికల సెక్టోరల్ అధికారులతో సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ

ఆదోనిరూరల్: ఆదోని ఎన్నికల అధికారి, సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ గురువారం ఎన్నికల సెక్టోరల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదోని నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలు ఉండగా 27 మంది రూట్ అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉండాల్సిన సౌకర్యాలపై ఆరా తీస్తారన్నారు. ర్యాంప్, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు. సమస్య ఉంటే రిటర్నింగ్ ఆఫీసర్ దృష్టికి తీసుకుని రావాలన్నారు. ఏఈఆర్ఓ, తహసీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనవరి 22న ఓటరు తుది జాబితా

ఓటర్ల తుది జాబితా జనవరి 22వ తేదీన ప్రచురించడం జరుగుతుందని ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ తెలిపారు. గురువారం స్పెషల్ సమ్మరీ రివిజన్–2024లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సబ్‌కలెక్టర్ హాల్‌లో సమావేశమై మాట్లాడారు. క్లెయిమ్స్, డిస్పోజల్స్ 12వ తేదీ నాటికి పూర్తి చేసి 22న ఓటర్ల తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్–2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు.ఏఈఆర్ఓ, తహసీల్దార్ వెంకటలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

ఆదోనిరూరల్: మండలంలోని సంతెకూడ్లూరు గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం ఆదోని సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన ర్యాంప్, టాయిలెట్స్, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు పక్కాగా ఉండేటట్లు చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ వెంకటలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభించిన సబ్‌కలెక్టర్

మండలంలోని సంతెకూడ్లూరులో ఆడుదాం–ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీలను సబ్‌కలెక్టర్ శివనారాయణశర్మ టాస్ వేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుదలతో రాణించాలన్నారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు.

– అలాగే గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, టాయిలెట్స్, వంటగది, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాఠశాల రికార్డ్స్ తనిఖీ చేసి, ప్రతి తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి నైపుణ్యాలను పరీక్షించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.

ప్రతిభను వెలికితీసేందుకే 'ఆడుదాం-ఆంధ్ర'


పెద్దహరివాణంలో కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

ఆదోని సెంట్రల్: ఆడుదాం – ఆంధ్ర క్రీడాపోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. గురువారం పట్టణంలోని పురపాలక మైదానంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఆర్ఆర్ లేబర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకులు వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌జీఓ కాలనీ స్కూల్, అక్షరశ్రీ, సెయింట్ జోసెఫ్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అవరణంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో క్రీడాకారులు పాల్గొన్నారు. పెద్దహరివాణం ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా పోటీల సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. క్రీడలను పలువురు ఆసక్తికరంగా తిలకించారు.

కౌతాళం: మండల కేంద్రంలో క్రీడాపోటీలను సర్పంచ్ పాల్‌దినకర్, మండల విద్యాధికారి శోభరాణి, బదినేహాల్‌లో కబడ్డీ పోటీలను ఉపాధ్యాయులు, ఎరిగేరిలో గ్రామ సర్పంచ్ గోవిందు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులు నైపుణ్యం ప్రదర్శించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడుతాయన్నారు.

మంత్రాలయం: మండలంలోని మంత్రాలయం వగరూరు, మాలపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ మణి మంజరి ఆధ్వర్యంలో ఆడుదాం–ఆంధ్ర క్రీడాపోటీలు నిర్వహించారు. ఆయా సచివాలయ పరిధిలోని కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరిగాయి. ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, పీఈటీలు, క్రీడకారులు పాల్గొన్నారు.


షటిల్ బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారులు


కౌతాళంలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంఈఓ

కోసిగి: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఆడుదాం – ఆంధ్ర పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటాలని కోసిగి బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం నాగేశ్వరి దేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో పీడీ రాజారాం ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. పోటీలు హోరాహోరీగా సాగాయి. సత్తా చాటిన క్రీడకారులను మండల స్థాయికి ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోసిగితో పాటు మండలంలోని 17 గ్రామ సచివాలయాల పరిధిలో పీఈటీలు, పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో క్రికెట్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించారు.

సంక్షేమ పథకాలతోనే విజయం


సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు గౌతమిరెడ్డి, హిరణ్మయిరెడ్డి

ఆదోని టౌన్: అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తాయని ఎమ్మెల్యే తనయుడు మనోజ్‌కుమార్ రెడ్డి, కుమార్తె గౌతమి రెడ్డి, కోడలు హిరణ్మయి రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం 5వ వార్డు విజయనగర్ కాలనీలో వీరు ముగ్గురూ మూడు బృందాలుగా ఏర్పడి పర్యటించారు. ప్రతి గడపకు వెళ్లి అవ్వ, తాత, అన్న అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఆయా కుటుంబాలకు వివిధ పథకాల చేకూరిన లబ్ధిని వివరించారు. అనంతరం జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాల వివరాలను వివరిస్తూ ముందుకుసాగారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమదృష్టికి తీసుకురావాలని, వాటిని వీలైనంత త్వరగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని భరోసాఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీకి మరోసారి విజయాన్ని చేకూరుస్తాయని, ప్రజలు సమాధానంగా చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు దేవా, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు శ్రీలక్ష్మి, మంజుల, మహిళా నాయకురాళ్లు, కౌన్సిలర్లు సునీతారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సిద్ధం

కౌతాళం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో ప్రజల ముంగిటకే సేవలు అందించాలన్న లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. అందులో భాగంగా గ్రామంలోనే సచివాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలన్న లక్ష్యంతో వాటిని పూర్తి చేసుకుంటూ పోతోంది. దీంతో ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లకు పక్కా భవనాలు నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. మండల పరిధిలోని ఉప్పరహాల్ గ్రామంలో సచివాలయ భవనాన్ని రూ.43 లక్షలతో నిర్మించారు. ఈ భవనం పూర్తి కావడంతో త్వరలోనే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చేతులమీదుగా ప్రారంభిస్తామని గ్రామ ఇన్‌చార్జ్ ఏకాంబర్‌రెడ్డి తెలిపారు.



ఉప్పరహాల్‌లో నిర్మించిన సచివాలయ భవనం